## పోసానిపేట గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సు ఏర్పాటు




**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** కామారెడ్డి నుండి అన్నారం వెళ్లే బస్సు వయా పోసానిపేట్ మీదుగా వెళ్తుంది. గురువారం అన్నారం నుండి వయా పోసానిపేట్ మీదుగా కామారెడ్డి వెళ్తుంది. డిపో మేనేజర్ కోరగా వారు సానుకూలంగా స్పందించి బస్సును పంపడం జరిగింది. ఈ బస్సు రోజు మధ్యాహ్నం కామారెడ్డి గంటలు 11-45 నిమిషాలు నుండి వయా పోసానిపేట మీదుగా అన్నారం వెళ్లి మళ్లీ పోసానిపేట మీదుగా కామారెడ్డి వెళ్తుంది. ఈ సందర్భంగా బస్సు ముందట కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉప సర్పంచ్ అంజయ్య, మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మహిళలు యువకులు విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము డిపో మేనేజర్ కి, సిఐ లింగమూర్తి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## బోదకాల వ్యాధితో బాధపడుతున్న మహిళను పరామర్శించిన డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** గురువారం వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్ కొడంగల్ లోని గాంధీ నగర్ లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. అక్కడ ఒక ఇంటిలో బోధకాల వ్యాధితో బాధపడుతున్న మహిళను పరిశీలించారు. బోదకాల వ్యాధి తీవ్రత పెరగకుండా తీసు కోవాల్సిన మందులు, దోమ కాటుకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గాంధీనగర్ లో నీటి నిలువ ప్రాంతాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయడము, యాంటీ లార్వా మెజర్స్ తీసు కోవాలని సబ్ యూనిట్ అధికారి పకీరప్పను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.

## పవర్ బ్యాంక్ లేక ఇబ్బందులు పడుతున్న బిఎల్ఓ లు

- **ఎస్ ఐ ఆర్ నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల ఆరోపణలు**
- **నవాబుపేట్ మండల బిఎల్ఓ లకు నేటికీ అందని పవర్ బ్యాంక్ లు**
- **కొన్ని మండలాలలో పవర్ బ్యాంక్ ఇచ్చినట్లు సమాచారం**

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని కొన్ని మండలాల పరిధిలోని బి ఎల్ ఓ లకు పవర్ బ్యాంక్ లు ఇచ్చినట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఎస్ ఐ ఆర్ మొబైల్ లోని ఆన్లైన్లో నమోదు చేయడం ద్వారా బి ఎల్ ఓ వాళ్ల దగ్గర మొబైల్ లో చార్జింగ్ అయిపోకూడదని ముందు చూపుతో వికారాబాద్ జిల్లా పరిధిలోని కొన్ని మండలాల బి ఎల్ ఓ లకు పవర్ బ్యాంక్ లో ఇచ్చినట్లు సమాచారం. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని బిఎల్ఓ లకు నేటికీ పవర్ బ్యాంకులు లేకపోవడంతో చార్జింగ్ సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేవలం నవాబుపేట్ మండల పరిధిలోని బి ఎల్ ఓ లకు ఇవ్వకపోవడం ఎస్ ఐ ఆర్ నమోదు చేయడంలో ఆలస్యం తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సమర్థవంతంగా పూర్తి కావాలంటే బి ఎల్ ఓ ల దగ్గర చార్జింగ్ సమస్య తలెత్తకుండా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నవబుపేట్ మండల పరిధిలోని బిఎల్ఓ లకు పవర్ బ్యాంక్ లు ఇచ్చే విధంగా చూడాలని కోరారు.

## హత్యాయత్నం పై కేసు నమోదు



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి గ్రామానికి చెందిన సుప్పని రవీందరకి అదే గ్రామానికి చెందిన రంగు రవీందర్ గౌడ్, రంగు రాజశేఖర గౌడ్ సన్నాఫ్ నారా గౌడ్ లకు ప్లాట్ విషయంలో గతంలో గొడవలు జరిగినవి. తేదీ 03.09.2026 నాడు ఉదయం అందాజా 10:30 గంటలకు రవీందర్ తన యొక్క 600 చదరపు గజాల ప్లాటులో హద్దురాళ్ళు పాతుచుండగా అక్కడికి గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్అతని తమ్ముడు రాజశేఖర గౌడ్ వచ్చి ఇక్కడ ఎందుకు హద్దురాళ్ళు పాతుతున్నావని సుప్పని రవీందర్ తో గొడవకు దిగి ఇద్దరు అన్నదమ్ములు కలిసి ఇతన్ని ఎలాగైనా చంపేస్తాం అనుకుంటూ ఇతన్ని చంపాలనే ఉద్దేశంతో అక్కడ ఉన్న రాళ్లతో ఇద్దరూ కలిసి ఇతని వెనకాల నుండి వచ్చి రాజశేఖర్ గౌడ్ ఇతన్ని పట్టుకోగా రంగు రవీందర్ గౌడ్ ఇతని తలపై రాయితో కొట్టగా ఇతని తలకు రక్తగాయం అయినది రాజశేఖర్ గౌడ్ అక్కడే ఉన్న కర్ర పెద్ద రాయితో ఇతని తల పైన ఇతని కుడికాలు బొటనవేలు పైన కొట్టగా బొటనవేలుకు రక్తగాయం అయినది అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామారెడ్డి ఎస్ఐ టి మురళి తెలిపినారు.

## సిడిసి ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి ని పరామర్శించిన పొంగులేటి



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఇటీవల శస్త్ర చికిత్స జరిగి,విశ్రాంతి తీసుకుంటున్న కూసుమంచి మండలంలోని ఈశ్వర మాదారం గ్రామానికి చెందిన సిడిసి ఛైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డిని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.తమ్ముడూ ధైర్యంగా ఉండు నేనున్నాని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.హాఫీజుద్దీన్, నాయకులు జూకూరి గోపాలరావు,పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వెయ్యోంతుల జోష్ - కూసుమంచిలో 1000 బైకులతో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**ఖమ్మం రాజముద్ర న్యూస్:** కూసుమంచి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కూసుమంచిలో కాంగ్రెస్ శ్రేణుల్లో వెయ్యోంతుల జోష్ కనిపించింది.నాయకన్ గూడెం నుంచి కూసుమంచి వరకు 1000 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓపెన్ టాప్ జీపులో ముందుకు సాగుతూ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపారు. అనంతరం కూసుమంచి ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు.

**3,475 రోజులు పాలించి చేసిందేమీ లేదు..**

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజలు బీఆర్ఎస్ దొరను ఫామ్ హౌస్ కే పరిమితం చేశారనే అక్కసుతో కాంగ్రెస్ ప్రజాపాలనపై బీఆర్ఎస్ నేతలు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 3,475 రోజుల వారి పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.




కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇలా ఎన్నో చేశామని, నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడాను తమ పాలనలో చూపామని అన్నారు. పెద్ద దొరనే ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యాడని, పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలని హితవు పలికారు.

**పాలేరులో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సే**

పాలేరు నియోజకవర్గానికి రూ.కోట్లాది నిధులతో ఎంతో చేశామని, భవిష్యత్తులో ఇంకెంతో చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో పాలేరు రిజర్వాయర్ ను నిర్లక్ష్యం చేసి ఇక్కడి రైతులను విస్మరించి మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు నీటిని తరలించారని విమర్శించారు. ఇప్పుడు గుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించినట్లు మాట్లాడడానికి సిగ్గుండాలని హెచ్చరించారు. పాలేరు అంటేనే కాంగ్రెస్ అని, పాలేరు తనకు సొంతిల్లు అని, ఎవరెన్ని పొర్లుదండాలు పెట్టినా మళ్లీ ఇక్కడ గెలిచేది, నిలిచేది ముమ్మాటికీ కాంగ్రెస్సే అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హాఫీజ్ ఉద్దీన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, జూకూరి గోపాలరావు, కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి, పాలేరు సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోదులబండలో ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి: సీపీఎం

**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి, మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యా, వైద్య సంస్థల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కె.వి.రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను సీపీఎం గ్రామ శాఖ సర్వే కమిటీ పరిశీలించింది.

**పీహెచ్‌సీలో సమస్యలు:**

పీహెచ్‌సీలో వైద్యాధికారులు, సిబ్బంది కొరత ఉందని, ఫార్మసీలో అవసరమైన మందులు అందుబాటులో లేక రోగులు బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని



తెలిపారు. 54 రకాల పరీక్షలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో కేవలం 10 రకాల పరీక్షలు మాత్రమే చూపిస్తున్నారని, కేవలం 4 పడకలతోనే ఆసుపత్రిని నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పాఠశాలల్లో పిచ్చి మొక్కల బెడద:**

జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల ఆవరణల్లో పిచ్చి మొక్కలు, పెరిగిన చెట్లతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వాష్ రూమ్ ల పరిసరాల్లో పరిశుభ్రత లోపించిందని గుర్తించారు.ఈ సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపాక మల్లేశ్వరరావు, సీపీఎం గ్రామ శాఖ సభ్యులు చింతలపాటి భాస్కర్, అనంత ఎల్లయ్య, ఆలకుంట్ల సీతారాములు, గోపి, కట్టేకోల చిన్నికృష్ణ, మరికంటి వెంకన్న పాల్గొన్నారు.

## గ్లోబల్ స్పార్క్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నసుల్లాబాద్, రాజముద్ర న్యూస్:** గ్లోబల్ స్పార్క్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా, భక్తి భావంతో నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేష ధారణలో పాల్గొని అందరినీ మంత్రముగ్ధులను చేశారు. విద్యార్థులు భగవాన్ శ్రీకృష్ణుడి బాల్యలీలలను ప్రతిబింబిస్తూ నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. ముఖ్యంగా "మకరందం దొంగిలించే కృష్ణుడు", "గోపికలతో ఆటలు" వంటి సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల అమాయక నటనకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను, ధర్మ బోధనలను విద్యార్థులకు వివరిస్తూ ఆయన సందేశాలను తెలియజేశారు. "ధర్మం కోసం పోరాడటం, సత్యాన్ని నిలబెట్టడం, కర్తవ్యాన్ని నిర్వర్తించడం" వంటి విలువలను పిల్లల్లో నాటేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మట్కీ ఫోడ్ (ఉరియాడి) కార్యక్రమం కూడా నిర్వహించబడింది. పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా వేడుకలను జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం అందమైన అలంకరణలతో, కృష్ణుడి చిత్రాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. విద్యతో పాటు విలువలను నేర్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మొత్తంగా గ్లోబల్ స్పార్క్ పాఠశాలలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి, ఆనందం, సంస్కృతి కలయికగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## మాకు నిబంధనలు వర్తించవు.. ప్రైవేట్ పాఠశాలల ఇష్ట రాజ్యం!

**పట్టించుకోని అధికారులు**

**నస్రుల్లాబాద్, రాజముద్ర న్యూస్:** నఃస్రుల్లాబాద్ మండలంలో అఃధికారిక లెక్కల ప్రకారం నాలుగు ప్రైవేట్ స్కూళ్లు ఉండగా వాటిలో సుమారు 1,500 వరకు విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో 50మంది వరకు ఉపాధ్యాయులు విద్యబోధన చేస్తున్నారు. ఇందులోనూ పలు పాఠశాలలు చాలా వరకు బోగస్ లెక్కలు చూపుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. పలుచోట్ల ప్రైవేట్ పాఠశాలలు చిన్న రేకుల షెడ్లలోనూ వసతులు లేకుండా నిర్వహిస్తున్నారనే విమర్శలు సైతం ఉన్నాయి. పలు ప్రైవేట్ పాఠశాలల తీరుపై ప్రత్యేక కథనం. విద్యార్థులకు సరిపడా క్లాస్ రూములు, టాయిలెట్లు, కనీసం గాలి, వెలుతురు ఉండటం లేదని, లైబ్రరీలు, సైన్స్ ల్యాబులు ఉండటం లేదు. పలు పాఠశాలలో ఇంటర్, డిగ్రీ వారితోనే క్లాసులు చెప్పిస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. దీనికి వారికి రూ. ఆరు నుంచి, రూ.15వేల లోపు జీతాలు ఇస్తున్నారు.




**అనుమతులు ఇలా...**

కొత్తగా పాఠశాల ప్రారంభించాలంటే... ప్రాథమిక, ప్రాథమికొన్నత వరకు రూ. పది వేలు, ఉన్నత పాఠశాలకు రూ. 20వేలు ఫీజు కట్టాలి. ఇక రెన్యువల్ గుర్తింపు కోసం ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలకి కేవలం రూ. 2,500, ఉన్నత పాఠశాలకు 5వేలు మాత్రమే వసూలు చేస్తున్నారు. విచిత్రమేమిటంటే.. ఏకంగా 18ఏండ్ల కింద అంటే 2008లో నిర్ణయించిన ఈ ఫీజుల రేట్లను ఇప్పటి వరకు అసలు మర్చనేలేదు. కానీ, ఆయా పాఠశాలలో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు మాత్రం ఏకంగా పది నుంచి 20రెట్లు పెరిగాయి. అప్పట్లో రూ. 5వేలు వసూలు చేస్తే, ఇప్పుడు కనీసం రూ.50వేల దాకా తీసుకుంటున్నారు.

**ఫైర్ నిబంధనల్లోనూ జిమ్మికులు...**

నిబంధనలు అమలులో అధికారుల తీరు విచిత్రంగా ఉంది. 2009 కంటే ముందు ఏర్పాటైన పాఠశాలకు ఫైర్ ఎన్ఓసీలు అవసరం లేదని, ఆ తరువాత ఏర్పాటు చేసిన పాఠశాలలకే ఫైర్ ఎన్ఓసి ఉండాలనే నిబంధన పెట్టారు. ఈ ఫైర్ ఎన్ఓసీలకు ఏడాది మాత్రమే వ్యాలిడిటీ ఉన్నప్పటికీ పాఠశాలలకు మాత్రం ఏకంగా ఐదేండ్ల వరకు ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. రెన్యూవల్ టైమ్లో అధికారులకు ముడుపులు ముట్టచెప్పి తనిఖీలన్నీ మమ: అన్పిస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. చిన్న పిల్లలు చదివే పాఠశాలలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పాత జీవోలను సవరించి, కొత్త జీవోల ప్రకారం నిబంధనలు రూపొందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నాయి

## పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చు




మంత్రి పొంగులేటి

**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఖమ్మం, పట్టుదలతో ప్రయత్నిస్తే నేటి నిరుద్యోగ యువతీ యువకులు భవిష్యత్తులో ఉద్యోగులుగా, అధికారులుగా స్థిరపడ వచ్చని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.పొంగులేటి స్వరాజ్యం-రాఘవరెడ్డి (పీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైట్ ఛాయిస్ నిర్వహణలో నగరంలోని బైపాస్ రోడ్డులోని రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఫ్రీ కోచింగ్ క్యాంప్ ను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో 2016లో 2,300 మందికి ఇలానే శిక్షణ ఇప్పించగా 350 మందికి పైగా ఉద్యోగాలకు ఎంపికయ్యారని, ఆ రోజు వారి తల్లిదండ్రుల కళ్లలో చూసిన ఆనంద భాష్పాలను ఎప్పటికీ మరువలేనని అన్నారు. మధ్యతరగతి యువత ఉన్నత భవిష్యత్తు కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఈ ఫ్రీ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోచింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఏదులాపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వి. సీతారాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొర్రా రాజశేఖర్, అడిషనల్ డీసీపీ రామానుజం, ఐఏఎస్ ట్రైనర్ ఆకెళ్ల రాఘవేంద్రరావు, రీజనింగ్ ఫ్యాకల్టీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల పీస్ కమిటీ సమావేశం

రామారెడ్డి ఎస్ఐ మురళి

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** త్వరలో జరగనున్న వినాయక చవితి ఉత్సవాల ఫీస్ కమిటీ సమావేశాన్ని గురువారం సాయంత్రం రామారెడ్డి ఎస్ఐ మురళి మాట్లాడారు. రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో వినాయక పండగ సందర్భంగా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతోనే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అల్లర్లు, గొడవలు లేకుండా శాంతియుతంగా వినాయక పండుగ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు, పద్ధతులను నిర్వాహకులకు వివరించారు. వినాయక నిమర్జనాలను నిమర్జనం ఉత్సవాలు భాగంగా వినాయకుని వినాయకుని విగ్రహాలను పెట్టేవారు ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ఈ సమావేశంలో రామారెడ్డి ఎస్సై మురళి, ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, గ్రామాల సర్పంచులు బండి ప్రవీణ్, నాగులపల్లి రాజేందర్, మోహన్, దోకి లచ్చయ్య, కిషన్ యాదవ్, గోవింద్ నాయక్, మోహన్ నాయక్, సుద్దాల లింగం, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



